మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

టీచర్ కావాలి...

టీచర్ రావాలి..!

- స్కూళ్లను మూసేసిన అధికారులు...!
- జీరో ఇంప్రోల్మెంట్ పేరుతో స్కూల్ బంద్...!
- ఒక పోస్టుకు ఇద్దరు టీచర్లు బదిలీ...!
- గందరగోళంలో ఉపాధ్యాయులు...!
- పాన్‌గల్ మండలంలో మూతపడ్డ పాఠశాలలు...!
- ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోని అధికారులు...!
- టీచర్ కావాలి...టీచర్ రావాలి అనే పరిస్థితి నెలకొంది...!
- ఆర్జేడి, డి.ఈ.ఓ, ఎం.ఈ.ఓ ల అధికారుల నిర్లక్ష్యం...!

వనపర్తి ప్రతినిధి జులై 05 ప్రభాతవార్త : కొత్త విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభమయ్యాయి. నిజామాబాద్ గ్రామంలో టీచర్ కరువయ్యారు అసలు ఇక్కడ స్కూలులో పిల్లలు ఉన్నప్పటికి జీరో ఎన్రోల్మెంట్ అని చూపడం ఒక వంతు అయితే ఇక్కడ ఉన్న టీచరును బదిలీపై పంపడం మరో వంతు అయింది, కనీసం మండల సంబంధిత ఎం.ఈ.ఓ కి డిస్ట్రిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నియమ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ క్రమంలో బడుల ప్రారంభ దశలోనే టీచర్ల కొరత ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా టీచర్లు లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన - మిగతా4లో..

మూతబడ్డ నిజామాబాద్ గ్రామం పాఠశాల

అమ్మ ఆదర్శ పాఠశాల
పనుల పురోగతిపై రివ్యూ మీటింగ్

జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి ప్రతినిధి జులై 05 ప్రభాతవార్త : అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జులై 15 లోపల పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి పై జిల్లా విద్యాశాఖ అధికారి,ఇంజనీరింగ్ అధికారులు మల్లయ్య, దేశ్యా నాయక్, శ్రీనివాస్, ఏఈ లతో సమీక్ష -మిగతా4లో..

సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్

టూరిజం హబ్‌గా

నల్లమల...

వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ్మకు స్వాగతం పలుకుతున్న ఎస్పీ

నల్లమల్లలో పర్యటిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

జంగల్ సఫారీ వాహనంలో నల్లమల్లలో పర్యటిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

- నల్లమలను పర్యాటక కేంద్రంగా మారుస్తాం..
- వన్యప్రాణులు శైవక్షేత్రాలు, జలపాతాలకు నిలయం
- అత్యంత రమణీయమైన వనరులకు కేంద్రం..
- టూరిజంతో నిరుద్యోగ యువతకు ఉపాధి
- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు
- నల్లమలలో మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటన

అచ్చంపేట, జూలై 5 ప్రభాతవార్త: నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు, శైవక్షేత్రాలకు, జలపాతలకు నిలయమై భక్తుల,ప్రయాణీకులకు కనువిందు చేసేలా దట్టమైన అటవీ ప్రాంతం ప్రతినిత్యం ఆహ్లాదకరంగా మారుతుందని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల్ల ప్రాంతంలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల బృందంతో కలిసి ఉమా మహేశ్వరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రులు, ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. రంగాపూర్ నిరంజన్‌షా వలీ దర్గాలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దర్గాలో చాదర్ అందించారు. అనంతరం నల్లమల్ల ప్రాంతంలో ఉన్న ముఖ్యమైన ప్రదేశాలను తిలకించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నల్లమల్ల అటవీప్రాంతాన్ని దేశ, విదేశీయుల పర్యాటకులను మెప్పించే దిశగా నల్లమల్లలో ఎకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో టూరిజాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంపొందించనున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు పేర్కొన్నారు. నల్లమల్ల ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు పర్యటించారు. అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు గ్రామ శివారులో ఉన్న చింతల చెరువు వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి 350 మొక్కలను నాటారు. భౌరాపూర్ పెంట వరకు జంగల్ సఫారీ వాహనంలో మంత్రులు, ఎమ్మెల్యేల అధ్యయన బృందం పర్యటించి నల్లమల్ల అటవీ ప్రాంతంలో పలు పర్యాటక ప్రదేశాలను పరిశీలించారు. పరహాబాద్ వ్యూ పాయింట్‌ను సందర్శించారు. నల్లమల్ల అటవీప్రాంతంలో అంత్యంత రమణీయమైన పర్యాటక వనరులు ఉన్నాయని, దేశ పర్యాటకులను నల్లమల్ల ప్రాంతంలో సందర్శించే విధంగా తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి నల్లమల్ల -మిగతా4లో..

డెంగ్యూ, సీజనల్ వ్యాధులు

ప్రబలకుండా చూడాలి..

- పూలకుండీలు, కూలర్లు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడండి
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 05 ప్రభాతవార్త : డెంగ్యూ, విషజ్వరాలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని జగ్జీవన్‌రాం నగర్‌లో డ్రైన్‌లను, ఇంటింటి పరిసరాలను పరిశీలించారు. డ్రైన్‌లు మురుగునీరు ప్రవహించేలా పరిశుభ్రం చేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారుల ను ఆదేశించారు. దోమల వృద్ధి చెందకుండా పాగింగ్, స్ప్రే నివారణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను -మిగతా4లో..

డ్రై డే సందర్భంగా పట్టణంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న కలెక్టర్

అమ్మ పేరుతో మొక్కనాటి సంరక్షిద్దాం..

గ్రీన్ మహబూబ్‌నగర్‌కు కృషి చేద్దాం : వృక్షో రక్షతి రక్షిత:

బిజెపి జిల్లా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన ఎంపి అరుణమ్మ

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 05 ప్రభాతవార్త : గ్రీన్ మహబూబ్‌నగర్ లక్ష్య సాధనకు పాలమూరు ప్రజలు సహకరించాలని, ప్రతి ఒక్కరూ అమ్మపేరుతో ఒక మొక్క నాటి సంరక్షించాలని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆమె మొక్కలు నాటి నీళ్లు పోశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో తమ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, సాహితిరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఎంపి డికె అరుణ

చరిత్రనే చెరిపేస్తారా..

- జడ్చర్ల రంగనాయక స్వామి గుట్ట వద్ద గుండం పూడ్చివేయడంపై స్థానికుల ఆందోళన
- నేడు ర్యాలీగా గుట్ట వద్దకు చేరుకొని ధర్నా చేసేందుకు సన్నాహాలు

గుట్టపై ఆలయం ఎదురుగా ఉన్న గుండాన్ని పూడ్చివేసిన దృశ్యం

జడ్చర్ల, జూలై 5, ప్రభాతవార్త: జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని రంగనాయకస్వామి గుట్ట(పెద్ద)కు సుమారు వెయ్యేండ్లకు పైగా చరిత్ర ఉన్నది. రంగనాయకస్వామివారు స్వయంభూగా వెలసినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఆలయ ధర్మకర్తగా చెప్పుకుంటున్న బాదేపల్లికి చెందిన రవితేజ గౌడ్ కొంత కాలంగా ఆలయ వ్యవహారాలు చూసుకుంటున్నట్లు చెబుతున్నాడు. వాస్తు ప్రకారంగా గుండం ఈశాన్య దిక్కున ఉండాలని, కానీ గుండం ఆగ్నేయంగా ఉందని ఇది గ్రామానికి అరిష్టం అని, కొందరు అర్చకులు చెప్పడంతో ఆగమనశాస్త్రం ప్రకారం ఆలయ ఎదురుగా ఉన్న పురాతన గుండాన్ని మట్టితో పూడ్చివేసినట్లు చెబుతున్న రవితేజ నిర్ణయాన్ని యావత్ జడ్చర్ల పట్టణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నారు. రవితేజ గౌడ్ ఏకపక్ష నిర్ణయాన్ని నిరసిస్తూ పట్టణవాసులు శనివారం పెద్దగుట్ట వరకు ర్యాలీగా చేరుకొని, గుట్టవద్ద జరిగిన పరిమాణాలను పరిశీలించి తదనంతరం జడ్చర్ల తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకొని తాసిల్దార్‌కు - మిగతా4లో..

కాంగ్రెస్ పార్టీలోకి చేరడానికి

ముహూర్తం ఫిక్స్..?

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ప్రతినిధి జులై 5 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరెందుకు రంగం సిద్ధమైనదని, సిఎం రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. శుక్రవారం ఎమ్మెల్యే మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డితో, సిఎం సలహాదారు మేము నరేందర్‌రెడ్డితో సమావేశం అయినట్లు తెలుస్తుంది. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో 6 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు, అందులో గద్వాల ఎమ్మెల్యే కూడా చేరుతున్నట్లు సమాచారం. ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. గత కొన్ని రోజులుగా బాహాటంగానే చర్చ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరిక విషయం అందరికి తెలిసిందే. అయితే గత పార్లమెంటు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని పలు సందర్భాల్లో బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభిమానులు చెప్పినప్పటికీ పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాక కాంగ్రెస్ పార్టీలోకి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేరుతున్నరని గత రెండు రోజులుగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభిమానులు చెప్పుకోవడం జరుగుతుంది. మరో రెండు రోజులలో కాంగ్రెస్ పార్టీలోకి సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొనున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వర్గీయులు చెప్పుకోవడం జరుగుతుంది.

డ్రైడే ఫ్రైడే..

- మైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ...!
- విష జ్వరాలు దరి చేరకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...!
- శానిటేషన్ సిబ్బంది అటెండన్స్ రికార్డులను పరిశీలించాలి...!
- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి ప్రతినిధి జులై 05 ప్రభాతవార్త : మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు దరి చేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శుక్రవారం డ్రైడే సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పెబ్బేరు మున్సిపాలిటీ, మండల పరిధిలోని గుమ్మడం, యాపర్ల గ్రామాల్లో ఉదయాన్నె పర్యటించి డ్రైడే నిర్వహణను పరిశీలించారు. పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు, ఆశా కార్యకర్తలకు ఆదేశించారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్‌లో శానిటేషన్ పనుల్ని పరిశీలించారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది అటెండన్స్ రికార్డులను పరిశీలించారు. పరిసరాల్లో నీటి నిల్వ, పాత టైర్లు తీసివేయాలని సూచించారు. ప్రత్యేక అధికారులు వారానికి రెండు సార్లు పర్యటించి పారిశుధ్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా ఇళ్ల పరిసరాలు పరిశీలించారు. పాత డబ్బాలు, కుండల్లో నిలువ ఉన్న నీటిని పడేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు ప్రజలకు డ్రైడే పై అవగాహన కల్పిస్తున్నారా? లేదా అని ప్రజలతో ఆరా తీశారు. అనంతరం గుమ్మడం, యాపర్ల గ్రామాల్లో డ్రైడే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు. పరిసరాలు ఎలా ఉన్నాయి అనే విషయాలు పరిశీలించారు. వర్షాకాలంలో పరిసరాలు, మిద్దెల మీద పాత టైర్లు, కుండలు, కొబ్బరి చిప్పలు, రోళ్ళు, బాటిల్ యొక్క మూతలు వంటి వాటిలో వర్షపు నీరు చేరడం వల్ల వాటిలో దోమలు గుడ్లు పెట్టి దోమల వ్యాప్తి శరవేగంగా జరుగుతుందన్నారు. దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల నిలువ నీరు ఉండకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. డ్రైడే రోజున పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ, ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రైడే, దోమల వ్యాప్తి, ఎలా జరుగుతుందో వివరించాలన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ యాపర్ల గ్రామ పంచాయత్ భవనాన్ని సందర్శించారు. జీపీ కి సంబంధించి అన్ని రకాల రికార్డులను పరిశీలించారు.

గురుకుల జూనియర్ కళాశాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సంచిత్ గంగర్వాల్

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

పెబ్బేరు మండలం గుమ్మడం, యాపర్ల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మరుగుదొడ్లు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఇళ్ల దగ్గర పరిశుభ్రత పాటించలన్నారు.

వనపర్తిలో మైనారిటీ బాలికల గురుకుల జూనియర్ కళాశాల సందర్శన

వనపర్తి జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలను ఇంచార్జ్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.కళాశాల ఆవరణలో దోమల బెడద ఎక్కువగా ఉందని, విద్యార్థులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని ప్రిన్సిపాల్ తెలపగా, వెంటనే పరిసరాలను శుభ్రపరిచి, ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. విద్యార్థులకు దోమల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.జెడ్పి సీఈఓ యాదయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి సురేష్, ఆర్టీఓ పద్మావతి, అడిషనల్ డిఆర్డిఓ నాగేంద్ర, డిఎల్‌పిఓ రఘునాథ్, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ శేషు, పంచాయతీ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కరివెనలో సురక్షా పోలీస్..!!

మానవ అక్రమ రవాణా నిరోధక చట్టంపై అవగాహన..

భూత్పూర్,జూలై 5, ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ జానకి ధరావత్ ఆదేశాల మేరకు శుక్రవారం భూత్పూర్ మండలం కరివెన గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సురక్షా పోలీస్ పేరిట కళాజాత నిర్వహించినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. కళాబృందం మానవ అక్రమ రవాణా నిరోధక చట్టం,బాల్యవివాహాలు, సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్‌లు వంటి అంశాలపై కళాబృందం సభ్యులు ఆట పాటలతో అందరికి అర్థమయ్యే రీతిలో ప్రదర్శించి వివరించి నట్లు ఎస్సై తెలిపారు.మాదకద్రవ్యాలు,సెల్‌వాడకం,ప్రేమ వ్యవహారాలవల్ల జరిగే అనర్థాలపై కళాబృందం సభ్యులు విపులంగా వివరించినట్లుఎస్సై తెలిపారు.కష్టపడి చదివి జీవితంగా ఉన్నత శిఖరాలధిరోహించాలని సూచించినట్లు చెప్పారు.ఈకార్యక్రమంలో కళాబృందం సభ్యులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘురామ్ ఇతర ఉపాధ్యా యులు పాల్గొన్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

డ్రైడేలో పాల్గొన్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ క్రిష్ణ..!!

భూత్పూర్,జూలై 5,ప్రభాతవార్త : జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ జిల్లాలోని ప్రతి గ్రామం,పల్లెల్లో పరిశుభ్రతను పాటించే విధంగా తీసుకునే చర్యల్లో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే శుక్రవారం భూత్పూర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డు అమిస్తాపూర్‌లో నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ క్రిష్ణ హాజరై పరిశుభ్రతా చర్యల్ని పరిశీలించారు.ఏడో వార్డులో విస్తృతంగా పర్యటించి ఇళ్లు, రోడ్లపై నిల్వ ఉన్న నీటిని తొలగించాలని ఆరోగ్య సిబ్బంధినాదే శించారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్,హెచ్‌ఏ ప్రమోద్ కుమార్ ఇతర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అచ్చంపేట ఎమ్మెల్యేకు మంత్రి పదవి కేటాయించాలి

ఉప్పునుంతల,జులై 05 ప్రభాతవార్త : మంత్రివర్గ విస్తరణలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణను మంత్రిగా ప్రకటించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల జగత్‌రెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కావడంతో మంత్రి వర్గంలో అచ్చంపేటకు అవకాశం కల్పించాలని, దీంతో అన్ని రంగాల్లో వెనుకబడిపోయిన అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. నల్లమల ముద్దుబిడ్డ డా. చిక్కుడు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీకి రెండు దశాబ్దాల కాలం నుంచి వాటిని బలోపేతం చేస్తూ 2024 అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో జరిగిన ఉమ్మడి పాలమూరు జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగిందని, ఈ ప్రాంత వాసుల ఆకాంక్ష నెరవేరాలంటే డా.చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవిలో స్థానం కల్పించాలని ఆయన కోరారు.

హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

అమరచింత జులై 05 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కేంద్రంలోని అమరచింత తాండలోని ఎస్సి హాస్టల్ విద్యార్థులకు శుక్రవారం ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రూపశ్రీ మాట్లాడుతూ, వర్షాకాలం సీజన్ వ్యాధుల పట్ల విద్యార్థులు పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని ఆమె విద్యార్థులను కోరారు. వర్షాకాలంలో దోమలు, ఈగల వల్ల టైఫాయిడ్, మలేరియా విష జ్వరాలు వ్యాపించే అవకాశం ఉందని విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె విద్యార్థులను కోరారు. అలాగే హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిబ్బంది. హాస్టల్ పరిసరాలలో పరిశుభ్రత ఉంచాలని హాస్టల్ వార్డెన్ బెనర్జీ సిబ్బందికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త సుజాత తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్‌కు ఘన సన్మానం

కొత్తకోట జులై 05 ప్రభాతవార్త : వనపర్తి జిల్లాలోని 14 మండలాలకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్లను గురువారం జిల్లా కలెక్టర్ నియమించారు. అందులో భాగంగా కొత్తకోట మండలానికి డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్ రెడ్డిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. శుక్రవారం వారిని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుంత మౌనిక ఘన స్వాగతం పలికారు. ముందుగా స్పెషల్ ఆఫీసర్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తకోట మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లాలని అందుకు మేమందరం సహకరిస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ బాల సతీష్ కుమార్, ఎపిఓ రాములు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉద్యోగ బదిలీ సన్మాన మహోత్సవం

శ్రీరంగపురం జులై 05 ప్రభాతవార్త : మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వృత్తినే దైవంగా భావించి అహర్నిశలు శ్రమించి 11 సంవత్సరాలు విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులు దాసరి చిన్న రాములు కు శుక్రవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని పవిత్రమైనదని, ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయ వృత్తికే దక్కుతుందని, ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించి విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించి ఉన్నత శిఖరాలకు వెళ్లడానికి తోడ్పతారని తెలియజేశారు. విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించినందుకు అభినందనీయమన్నారు. గ్రామస్తులు ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ..11 సంవత్సరాలు గ్రామంలో విద్యార్థులకు విద్యను అందించి పెబ్బేరు బదిలిపై వెళ్తునందుకు చాలా బాధగా ఉందని వారన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం కూడా నిర్వహించి , చక్కటి విద్యను అందించినందుకు అలాగే 30 మంది విద్యార్థులకు గురుకులాలు సీట్లు సంపాదించేలా చేసినందుకు అందరూ అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఎక్కడ బదిలీ అయినా ఇంకా ఉన్నతమైన స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ బృందం ప్రదీప్, రవి, నరేష్, శివశంకర్, విద్యార్థులు, గ్రామస్థులు ఈశ్వరయ్య, ఆంజనేయులు, భీరం రాజశేఖర్ రెడ్డి, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం : చైర్మన్

ఆత్మకూర్ జులై 05 ప్రభాతవార్త : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతామని ఆత్మకూర్ మున్సిపల్ చైర్పర్సన్ ఎం.గాయత్రి ,రవి కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని బిజెపి క్యాంపు కార్యాలయ ఆవరణలో మున్సిపల్ పాలకవర్గం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ రాబోయే తరాలకు పర్యావరణాన్ని పరిశుభ్రంగా అందించేందుకుగాను ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పరిరక్షించాల్సిన బాధ్యతను తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రానున్న వర్షాకాలంలో విరివిగా మొక్కలు నాటి కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటడం ద్వారానే సమాజంలో కాలుష్య నివారణ సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం కలుగుతుందని ప్రస్తుతం కాలుష్యం ద్వారా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ముప్పుని ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని చైర్పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు యాదమ్మ, నాగలక్ష్మి, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మండల రామకృష్ణ, తబస్సుం బేగం, చెన్నయ్య, పోషన్నా తదితరులతో పాటుగా మున్సిపల్ సిబ్బంది. రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులోని బిజెపి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ కమిషనర్

వన మహోత్సవ కార్యక్రమంలో పలువురు మొక్కలు నాటుతున్న దృశ్యం

ఈ మలుపు యమా డేంజర్..

ఉప్పునుంతల, జులై 05 ప్రభాతవార్త : రోడ్డు వేశారు నిబంధనలు మార్చారు..ఆర్‌అండ్‌బి శాఖ అధికారుల నిర్లక్ష్యమే ప్రజా ప్రతినిధుల అలసత్వమో తెలియదు గాని, ఈ మార్గం గుండా రాత్రి వేళల్లో ప్రయాణం చేస్తే అదుపు తప్పితే అధోగతే. ఇదే ప్రాంతంలో ఎంతో మంది యువకులు ద్విచక్ర వాహనంపై పయనిస్తూ గోతిలో పడి ఎంతో మంది చనిపోతున్నప్పటికి సంబంధిత ఆర్‌అండ్ శాఖ అధికారులకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న సంఘటన ఉప్పునుంతల, అచ్చంపేట మార్గంలో ఉన్న కట్లబండ వద్ద ఉన్న మలుపు యమా డేంజర్‌గా మారింది. మండల కేంద్రం నుంచి అచ్చంపేటకు వెళ్లే మార్గంలో కట్టబండ సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద ఎలాంటి సిగ్నల్స్ లేకపోవడంతో రాత్రివేళల్లో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న యువకులు ఆ జాగ్రత్తగా నడిపిన అతివేగంగా వెళ్ళిన లేక ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఏ మాత్రం నిర్లక్ష్యంగా పయనించిన గోతిలో పడి ప్రాణాలు వదలాల్సిందే. సంఘటన జరిగినప్పుడు హడావిడి చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఎంతో మంది ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ గోతిలో పడి ఎంతోమంది ప్రాణాలు వదిలారు. తర్వాత మాత్రం ఇదే ప్రాంతంలో జరగడానికి కారణాలేంటి చేయాల్సిన పనులేంటి తీసుకోవాల్సిన జాగ్రత్త పట్ల ఎవరు పట్టించుకోవడం లేదు. అచ్చంపేట నుంచి ఉప్పునుంతల వరకు డబుల్ రోడ్డు వేసి ఏళ్లు గడుస్తున్నా ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు రోడ్డు మార్గం గుండా ఎలాంటి హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి ఆర్‌అండ్‌బి శాఖ అధికారులచే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసేవిధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

హెచ్చరిక బోర్డులేని డేంజర్‌గా ఉన్న మూలమలుపు

పరిశుభ్రతను పాటించి అంటువ్యాధులను

తరిమికొడదాం : మున్సిపల్ కమిషనర్

ఆత్మకూర్ జులై 05 ప్రభాతవార్త : ప్రస్తుత వర్షాకాలం సీజన్లో అంటువ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతను పాటించి అంటు వ్యాధులను తరిమికొడదామని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ నాగరాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని ఆరవ వార్డులో మున్సిపల్ కమిషనర్ చైర్మన్ తదితరుల ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి వార్డులోని మురుగు కాలువలను శుభ్రం చేయడమే కాకుండా కాలనీవాసుల ఇంటి ఆవరణలో మురుగునీటిని పారబోయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం అంటువ్యాధుల బారిన పడి ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగానే ప్రతి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డ్రైడే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఇందుకుగాను పట్టణ ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందజేసి మున్సిపల్ సిబ్బందికి తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. ప్రతివారం ఒక వార్డులో పరిశుభ్రత పాటించే కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు మున్సిపల్ కౌన్సిలర్లు తమ వంతు ప్రయత్నం కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రీ, రవికుమార్ యాదవ్‌తో పాటుగా వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,ఆరో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ యాదమ్మ ,పలువురు కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రైడే కార్యక్రమంలో భాగంగా మురుగు కాలువలు శుభ్రం చేపిస్తున్న మున్సిపల్ కమిషనర్

అక్రమ అరెస్టులు మానుకొని రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలి

మాగనూరు, జులై 05 ప్రభాతవార్త : మండల కేంద్రంలో అంగన్‌వాడీలకు రెండు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని ఉద్యమిస్తుంటే ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు విమర్శించారు. శుక్రవారం ఛలో కొడంగల్లో భాగంగా సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమంలో భాగంగా బయలుదేరిన యూనియన్ నాయకుల ఇండ్లకు వెళ్లి అక్రమ అరెస్టులు చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండించాలని అన్నారు. 40 సంవత్సరాలు ఐసిడిఎస్‌లో బడుగు బలహీన వర్గాలకు సేవలందించిన అంగన్‌వాడీలకు అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ అందిస్తూ అగౌరవ పరుస్తున్నారని విమర్శించారు. అంగన్‌వాడిల పోరాటంపై ప్రభుత్వం నిర్బందాన్ని వెంటనే ఆపి రిటైర్మెంట్ అవుతున్న అంగన్‌వాడిలకు గౌరవప్రదంగా ఇంటికి వెళ్లేందుకు గత ప్రభుత్వ ఒప్పందం మేరకు పదవీ విరణ బెనిఫిట్ కనీసం 2 లక్షల కల్పించాలని అన్నారు. రిటైర్మెంట్ అవుతున్న వారికి వేతనంలో సగం పెన్షన్ రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ శోభ, తులసి, జగదీశ్వరి, మహేశ్వరి, ముద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను అరెస్టు చేసిన పోలీసులు

కొరటికల్ గ్రామంలో సామాజిక తనిఖీపై గ్రామసభ

ఉప్పునుంతల,జులై 05 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా శుక్రవారం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లలిత ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఆర్పి మౌనిక సామాజిక తనిఖీ వివరాలను గ్రామసభలో చదివి వినిపించారు. గ్రామంలో 235 జాబ్ కార్డులకు పని కల్పించినట్లు ఆమె వివరించారు. కుటుంబాలు వేరుపడినందున తమకు ప్రత్యేక జాబ్‌కార్డులు కావాలని గ్రామానికి చెందిన మూడు కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నట్లు సామాజిక తనిఖీలో వెల్లడించారు. గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన 20 రకాల పనులను చేపట్టినట్లు వివరించారు. ఇందులో ఒకటి ఆర్టికల్చర్‌కు సంబంధించిన పనులు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సామాజిక తనిఖీలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ పశువైద్యాధికారి నరెందర్, టెక్నికల్ అసిస్టెంట్ జీవన్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఈసి కురుమరెడ్డి, నాయకులు గోపిరెడ్డి రఘుపతిరెడ్డి, గోపిరెడ్డి వెంకటరెడ్డి, మండల రైతు కిసాన్ మేళా మండలాధ్యక్షుడు గోపిరెడ్డి రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొరటికల్ గ్రామసభలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి లలిత

ప్రస్తుత వర్షాకాల సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

14,15 వార్డులలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

కొత్తకోట జులై 05 ప్రభాతవార్త : ప్రస్తుత వర్షాకాల సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని..నిల్వ నీటిని ఎప్పటికప్పుడు నిల్వ లేకుండా చేయాలని లేనిపక్షంలో శుభ్రమైన నీటిని నుండి దోమలు తయారై ప్రమాదకరమైన డెంగ్యూ వాధికి దారితీస్తుందని దింతో పాటు మలేరియా, టైఫాయిడ్ లాంటి భయంకరమైన జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొత్తకోట మున్సిపల్ ప్రత్యేక అధికారి స్వర్న్ సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని , విశ్వేశ్వర్, మున్సిపల్ కమిషనర్ సూర్య నారాయణలు అన్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం వార్డులలో నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని 14,15 వార్డులలో ప్రారంభించి పరిసరాల పరిశుభ్రత పై నిల్వ నిటిని తొలగించే విధానం పై ఆయా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పద్మ , అయ్యన్న, ఖాజా మైనోద్దిన్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ కృపయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీధర్, సామాజిక కార్యకర్త డేవిడ్ రాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆర్పిలు, ఆశా వర్కర్లు, వాటర్ వర్క్స్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్న అధికారులు

జిల్లా పరిషత్ బాధ్యతలను స్వీకరించిన అదనపు కలెక్టర్...

పుష్ప మొక్క అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

వనపర్తి ప్రతినిధి జులై 05 ప్రభాతవార్త : జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ గడువు జులై 4తో ముగియడంతో నిబంధనల ప్రకారం శుక్రవారం జిల్లా ఇంచార్జి సంచిత్ గంగ్వార్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఛాంబర్‌లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యాదయ్య సంతకాలు చేయించి బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కా ర్యాలయ సిబ్బందితో పరిచయం చేసుకోని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2023-24బడ్జెట్ కేటాయింపులు, ఖర్చు, మిగిలిన బడ్జెట్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తానని తెలియజేశారు.జడ్పి సిఈఓ యాదయ్య,డిప్యూటీ సిఈఓ రామ మహేశ్వర్ రెడ్డి, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిబసవన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆది బసవన్న ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

శ్రీరంగపురం జులై 05 ప్రభాతవార్త : మండల కేంద్రంలో వెలసిన ఆది బసవన్న స్వామి ఆలయంలో శుక్రవారం శివ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున శివలింగానికి పండ్లు, పాలు, పంచదార, పూలతో భక్తులు అభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం సూర్యవంశం కుమ్మరి వెంకటయ్య, సరోజ శివ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆది బసవన్న ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, సందు రవి సభ్యులు కుమ్మరి గోవిందు, సతీష్ యాదవ్, కుమ్మరి శ్రీను, రంగస్వామి, రామకృష్ణ, పార్వతీశం, లక్ష్మణ్, కుమ్మరి సురేష్, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కొత్తకోట జులై 05 ప్రభాతవార్త : కొత్తకోట మండలం విలియం కొండ గ్రామంలో బదిలిపై వెళ్తున్న ఉపాధ్యాయులను గ్రామ నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ పాఠశాలలో గత 14 ఏండ్లుగా ఉపాధ్యాయులుగా శేఖర్ గౌడ్, మహేశ్వరి లు విధులు నిర్వర్తించి ఎంతో మంది విద్యార్థులను చక్కదిద్ది చదువులో ప్రయోజకులను చేశారని గుర్తు చేశారు. అలాగే పాఠశాల అదనపు గదులు కొత్త బిల్డింగ్ కొరకు వారి పాత్రను కొనసాగించి మేలు చేశారని చెప్పారు. ఇక్కడ పని వీరు బదిలిపై వెళ్లడం బాధాకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ నరేష్, యాదిరెడ్డి, రోస్ రెడ్డి, బాలు నాయక్, ప్రశాంత్, రాజు గౌడ్, విష్ణు, ఈశ్వర్ రెడ్డి, శ్రీశైలం, అంజి, సురేష్, నాగరాజు, ప్రవీణ్, నవీన్, అంజి నాయక్, రమేష్ నాయక్, శివచారి, రామకృష్ణారెడ్డి, కురుమయ్య, రాములు, అంజలయ, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాకు ధైర్యాన్నిచ్చి నడిపించిన అందరికీ కృతజ్ఞతలు

● కొత్తకోట జడ్పిటీసి, జెడ్పి వైస్ ఛైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్

కొత్తకోట జులై05 ప్రభాతవార్త: తనకు ధైర్యం ఇచ్చి ముందుకు నడిపించిన నాయకులు కార్యకర్తలు ప్రజలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అంటూ కొత్తకోట జడ్పిటిసి, జెడ్పి వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్‌గౌడ్ అన్నారు.శుక్రవారం కొత్తకోట మండలం జడ్పిటిసిగా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆశీర్వాదంతో తనకు జెడ్పిటీసీగా, జెడ్పివైస్ చైర్మన్ గా అవకాశం కల్పించిన కొత్తకోట మండల ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు,బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరు పేరునా నా యొక్క కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయంగా ఒక ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఉన్న నాకు మేమున్నామని ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులకు, మాజీ జెడ్పిటీసీ విశ్వేశ్వర్,మాజీ ఎంపీపీ గుంత మౌనికకు,సిడిసి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు, తోటి జడ్పిటిసిలకు, ఎంపీపీలకు, సర్పంచులకు, ఎంపీటీసీలకు, డిప్యూటీ సర్పంచులకు, ప్రభుత్వ గ్రామ,మండల, జిల్లా పరిషత్, మహిళా సంఘాల , మహిళా శిశు సంక్షేమ శాఖ, అంగన్వాడి, అధికారులు సిబ్బందికి నా కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పిటిసిగానన్ను, నేను చేసిన కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన విలేకరులకు, సోషల్ మీడియా ప్రతినిధులకు నా ప్రత్యేకమైన కృతజ్ఞతలు అని తెలిపారు. మా ఈ ప్రయాణం సజావుగాసాగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.

ఖరీఫ్ పంటల సాగును నమోదు చేసుకోవాలి

వ్యవసాయ సాగు పంటలను ఆన్లైన్లో నమోదు చేస్తున్న వ్యవసాయ అధికారి మౌనిక

ఇటిక్యాల జూలై 5 ప్రభాతవార్త: గ్రామాలలోని రైతులు సర్వే నంబర్ల ఆధారంగా ఖరీఫ్ సీజన్లో పంటల సాగును వ్యవసాయ అధికారుల దగ్గర నమోదు చేయించాలని ఏఈఓ మౌనిక రైతులకు వివరించారు .శుక్రవారం మండల పరిధిలోని బి.వీరాపురం .గార్లపాడు గ్రామాలలో గ్రామ వ్యవసాయ అధికారి .మౌనిక పంటల సాగు చేసుకున్న రైతుల పొలాల దగ్గరకు వెళ్లి వారు సాగు చేసుకున్న పంటల నమోదును ఆన్ లైన్ లో నమోదు చేశారు .ఈ క్లస్టర్ పరిధిలో ధోని గ్రామాల రైతులు ఖరీఫ్ లో సాగు చేసుకున్న పంటలను తప్పనిసరిగా నమోదు చేయించాలని రైతులకు సూచించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

పెద్దమందడి జులై05 ప్రభాతవార్త: పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ముమ్మాల కిష్టమ్మ మృతి చెందింది. ఈ విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి తెలుపగా, వెంటనే ఎమ్మెల్యే పెద్దమందడి కాంగ్రెస్ సమన్వయకర్త తూడి శ్రీనివాసరెడ్డి కి సమాచారం అందించారు. తక్షణమే స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి మృతురాలి దహన సంస్కారాల నిమిత్తం తూడి బ్రదర్స్ రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు తూడి బ్రదర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు తూడి బ్రదర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో మాజీఎంపిటిసి రామచంద్రగౌడ్,మాజీ ఉపసర్పంచ్ శివరాజ్, యూత్ అధ్యక్షుడు రాములు యాదవ్, కోశాధికారి వెంకటేష్, శివరాం, మొగులయ్య, రాము, బాలకృష్ణ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు , యువకులు ఉన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న వంశీచంద్‌రెడ్డి

బాలానగర్,జులై 05 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ నాయకలు, గుండేడ్ గ్రామ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మాతృమూర్తి సట్టి సత్యమ్మ అంత్యక్రియల్లో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం సత్యమ్మ పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం వంశీచంద్‌రెడ్డి సత్యమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్,ఓబిసి జిల్లా ఛైర్మన్ తిరుపతి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆది రమణరెడ్డి, సాదు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ సోమ్లానాయక్ పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

● సిఐటియు జిల్లా కో కన్వీనర్‌గా గోవిందరాజు

మక్తల్,జులై 05 ప్రభాతవార్త: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యల పరిష్కారానికై శాంతియుతంగా పోరాడుతున్న తమను అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేయడం తగదని, అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఏ మాత్రం ఆపలేరని సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవిందరాజ్ అన్నారు. శుక్రవారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నాకు వెళుతున్న అంగన్‌వాడీ టీచర్లను మక్తల్‌లో పోలీసులు అడ్డుకుని, స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఏళ్లుగాసిడిఎస్‌లో బడుగు, బలహీనవర్గాలకు సేవలందించిన అంగన్‌వాడీలకు అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ అందిస్తూ అగౌరవపరుస్తున్నారన్నారు. అంగన్‌వాడీల పోరాటంపై ప్రభుత్వ నిర్బందాన్ని వెంటనే ఆపి రిటైర్మెంట్ అవుతున్న అంగన్‌వాడీలకు గౌరవ ప్రదంగా ఇంటికి వెళ్లేందుకు గత ప్రభుత్వం ఒప్పందం మేరకు బెనిఫిట్ కనీసం రూ. 2 లక్షలు కల్పించాలని అన్నారు. రిటైర్మెంట్ అవుతున్న వారికి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకురాలు మంజుల, టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను పోలీస్ స్టేషన్‌కు తరలించిన దృశ్యం

పాలిటెక్నిక్, కేజీబీవీ కళాశాలలో తిష్ట వేసిన సమస్యలు

● వేపుగా గడ్డి పెరగడంతో పాముల సంచారం!
● పట్టించుకోని అధికారులు
● ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు



పాలిటెక్నిక్, కేజీబవి కళాశాలల్లో పెరిగిన గడ్డి

గద్వాల ప్రతినిధి జులై 5 ప్రభాతవార్త: గోన్‌పాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో, అదే విధంగా కేజీబీవీ పాఠశాల, కళాశాలలో అనేక సమస్యలు ఉన్నాయని, సమస్యల పరిష్కారం విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు విఫలం అయ్యారని విద్యార్థుల తల్లి, దండ్రులు ఆరోపిస్తున్నారు.పాలిటెక్నిక్ కళాశాలలో గడ్డివేపుగా పెరిగిందని, కళా శాల ఎదుట ఉన్న మురికి కాలువలో నీరు నిలిచి ఉండడంతో దోమలు, ఈగలు సంచరిస్తున్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో గడ్డి పెరగడంతో ఆ గడ్డిలో పాములు సంచరిస్తున్నాయని విద్యార్థులు, విద్యార్థినిలు ఆరోపిస్తున్నారు. కళాశాల భవనంలో వర్షపు నీరు నిలువ ఉంటుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కేజీబీవీ పాఠశాలలో, కళాశాలలో తిష్ట వేసిన సమస్యలు...కేజీబీవీ పాఠశాల, కళాశాలలో అనేక సమస్యలు ఉన్నాయని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరము విద్యార్థి సంఖ్య పెరిగిందని అదన్నాపూర్ తరగతి గదుల అవసరము ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండు చేస్తు న్నారు. సుమారు 300 మందికి పైగా విద్యార్థినిలు ఉన్నారు. వారు పడుకునేందుకు గదులు సరిపోవడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు అంటున్నారు. కనీసం ఇంకా నాలుగు అదనపు తరగతి గదులు అవసరం ఉందని సిబ్బంది అంటున్నారు. ఈ విషయంలో జిల్లా ఉన్న తాధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదని, విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపించారు. ఇక్కడ విద్యార్థులు ఆడుకునేందుకు ఆట స్థలము కూడా లేదని, ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు ఉపాధ్యాయులు మేము సీనియర్లమంటూ విద్యార్థుల తల్లి దండ్రులకు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని కొత్తగా అడ్మిషన్లను తీసుకోకుండానే పంపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మేము ఇక్కడ 16 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నామని, మేము చెప్పినట్లే అందరూ వినాలని కొందరు మహిళా ఉపాధ్యాయురాల్లు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొత్తగా వచ్చే అమ్మయిల అడ్మిషన్లు తీసుకోవాల్సి ఉండగా వాళ్లు తిరస్కరిస్తున్నట్లు విద్యార్థినిల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం విద్యను ప్రోత్సాహించాలని ప్రచారం చేస్తుండగా మరోవైపు కస్తూర్బాలో పనిచేస్తున్నమహిళ ఉపాధ్యాయులు మాత్రం అమ్మాయిలను విద్యకు దూరం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈపాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థినిలు తల్లిదండ్రులు డిమాండు చేస్తున్నారు.

అక్రమంగా ప్రభుత్వ గుట్టలను తవ్వితే కఠిన చర్యలు

అక్రమంగా మట్టిని తవ్విన స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఆర్ఐ

లింగాల,జులై 05 ప్రభాతవార్త: మండలంలో ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ గుట్టలను (ప్రభుత్వ స్థలాలు) తవ్వితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ఉమ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఉమ మాట్లాడుతూ అంబట్‌పల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 406లోని 5.15 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని అదే గ్రామానికి కొంత మంది వ్యక్తులు అచ్చంపేట ఆర్డీఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అచ్చంపేట ఆర్డీఓ ఆదేశాల మేరకు అక్రమంగా మట్టిని తరలిస్తున్న స్థలానికి చేరుకుని పరిశీలించగా అక్కడ వాహనాలు లేవని తెలిపారు. మండలంలోని అంబట్‌పల్లి మాత్రమే కాకుండా ఆయా గ్రామాల్లో ప్రభుత్వ స్థలంలోని మట్టిని (మొరం) అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ఆర్ఐ సీతారాం, గ్రామస్తులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

ఇంటర్ విద్య కార్యాలయంలో వనమహోత్సవంలో డిఐఈఓ శ్రీధర్ సుమన్

వన మహోత్సవంలో పాల్గొన్న డిఐఈఓ, విద్యార్థులు, అధ్యాపకులు

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 05 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయం, బాలికల జూనియర్ కళాశాలలో వనమహోత్సవం కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 జూనియర్ కళాశాలల్లో 2500 పైగా మొక్కలు నాటడానికి ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిలతో పాటు వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జులైమాసంలో నిర్వహించే వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటడాన్ని ఒకపవిత్ర కార్యంగా చేపట్టాలని అన్నారు. కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది మొక్కలను నాటడమే కాకుండా ప్రతిరోజు వాటికి నీరందించి ఎదిగే వరకు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కౌసర్‌జహా,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది సందీప్, సాదిక్ పాల్గొన్నారు.

బాధితులకు ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టాలి

● వనపర్తి ఎస్పీ రక్షిత కె మూర్తి

పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి టౌన్ జులై 05 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో ఆకస్మికంగా వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పలు కేసుల వివరాలను గురించి ఎస్సై జయన్న, రామరాజులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రిసెప్షన్ వర్టికల్ రికార్డును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు రోజువారి పురోగతి సిసిటిఎన్ఎస్ నందు అప్లోడ్ చేయవలెను అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ఎస్సైలు, ఏ ఎస్ ఐ లు హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల దశను మార్చేది ఉపాధ్యాయులే

విద్యార్థులు చదువులతో పాటు ఇతర అనేక అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలి : రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎల్.వి.సుబ్రహ్మణ్యం

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న నిర్వాహకులు

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 05 ప్రభాతవార్త: బాలికలకు విద్యను ప్రోత్సహించాలన్న సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన తెలుగు మీడియం విద్యార్థినిలకు గ్రామీణ భాగస్వామ్య సంస్థ (విఐపి) ఆధ్వర్యంలో శుక్రవారం బహుమతుల ప్రధానం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మాజీ ఐఎఎస్ అధికారి ఎల్.వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినిలకు అవార్డులను అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లోని తెలుగు మీడియంలో చదివిన 19 మంది విద్యార్థినిలకు అవార్డులు లభించాయి. జిల్లాలోని 17 మండలాలకు చెందిన 19 మంది విద్యార్థినిలకు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థినిలకు విఐపి సంస్థ తరపున మాజీ ఐఎఎస్ అధికారి ఎల్.వి.సుబ్రహ్మణ్యం ప్రశంసా పత్రంతో పాటు 5 వేల నగదు, 20 వేల బ్యాంక్ డిపాజిట్‌లు, జ్ఞాపికలను అందజేశారు. అలాగే విద్యార్థు తల్లిదండ్రులకు పసుపు, కుంకుమతో కూడిన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఐఎఎస్ అధికారి ఎల్.వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులన్నింటికి ప్రధాన కారణం ఉపాధ్యాయులేనని,ఉపాధ్యాయులు తలచుకుంటే విద్యార్థి దశను మార్చగల సామర్థ్యం వారికే ఉందని, అందుకే నాకు ఉపాధ్యాయులంటే ఎనలేని గౌరవం ఉందన్నారు. పుట్టుకతోనే ఆస్తులు అంతస్తులు లేకపోయినా పుట్టుకతోనే తెలివితేటలు వెంట వస్తాయని,ఆ తెలివి తేటలను సరైన పద్ధతిలో వాడుకుంటే పైకి వస్తారని, లేకుంటే అక్కడే ఉండిపోతారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ధర్మాన్ని నిలబెట్టాలని, ధర్మం అంటే మతం కాదని, ధర్మం వేరు మతం వేరని, ధార్మికమైన సమాజం కోసం ఉపయోగపడే ధర్మమనిఎల్.ఇ.సుబ్రహ్మణ్యం అన్నారు. 1990, 1992 సంవత్సరాల మధ్య తాను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా కొనసాగానని ఆ సమయంలో అక్షర కిరణం పేరిట రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరుగుతూ వయోజన విద్యపై అవగాహన కల్పించే వాళ్లమన్నారు. ఆ సమయంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అక్షరాస్యత కేవలం 23 శాతం మాత్రమే ఉండేదని, తాను వందశాతం తీసుకు వచ్చేం దుకు కృషి చేయాలని చెబుతుంటే చాలామంది నవ్వుకునే వారని, కానీ ఇప్పుడు పరిస్థితిలో పూర్తిగా మార్పు వచ్చిందని, అందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు తెచ్చుకున్న ఈ విద్యార్థినిలు ఉదాహరణ అని అన్నారు. గత 40 సంవత్సరాలుగా విఐపి సంస్థ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని విద్యార్థినిలను ప్రోత్సహించడం గర్వకారణమన్నారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినిలకుఅవార్డుతో పాటునగదు,మెరిట్ ధృవపత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.గ్రామీణ భాగస్వామ్య సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేందర్‌స్వామి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు వనపర్తి,నారాయణపేట,మహబూబ్‌నగర్ జిల్లాలో కలుపుకుని ఈ విద్యాసంవత్సరానికి గాను 52మంది విద్యార్థినిలకు ప్రోత్సాహక అవార్డులు అందించడం జరిగిందని తెలిపారు. 2016 నుంచి 2024 వరకు ఇప్పటివరకు మొత్తంగా 201 మంది విద్యా ర్థినిలకు ఈ అవార్డుల ప్రధానోత్సవంచేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా వెనకబడ్డ జిల్లాగా గుర్తింపు పొందిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో చదువుకోవాలని పట్టుదల ఉన్నా కొన్ని కారణాల వల్ల బాలకలువిద్యకు దూరమవుతున్నారని వారిలో ప్రతిభ ఉన్న విద్యార్థినిలు కూడా ఉన్నారని వారు మధ్యలో విద్యను ఆపకూడదన్న ఉద్దేశంతోనే బాలికలకు ప్రోత్సాహకంగా అవార్డులనుఅందిస్తున్నామని కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామీణ భాగస్వామ్యసంస్థ (విఐపి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డైరెక్టర్ నాగేందర్‌స్వామి, ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ టికెఎస్ శర్మ, విద్యార్థినిల తల్లిదండ్రులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీమాత పల్లకిసేవ

వాసవీమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

దేవరకద్ర,జులై05 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఘనంగా కుంకుమార్చన : దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్ర నామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు. మహా మంగళ హారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి విలువైనది

బదిలీపై వెళ్తున్న ప్రధానో ఉపాధ్యాయుని సన్మానిస్తున్న నాయకులు

ఇటిక్యాల జులై 5 ప్రభాతవార్త: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని ఉపాధ్యాయులు బోధించిన బోధనలను విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఇదే పాఠశాలలో చిన్నప్పుడు చదువుకొని విదేశాలకు వెళ్లి రావడం జరిగిందని శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ నాయకుడు సోమనాద్రి విద్యార్థులకు వివరించారు . శుక్రవారం మండల పరిధిలోన కొండేరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన ఉదయ్ కిరణ్ బదిలీపై వెళ్తుండగా ఈ సందర్భంగా శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి మండల విద్యాధికారి అశోక్ కుమార్ తో కలిసి గ్రామ నాయకులు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు . ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు.విద్యా కమిటీ మాజీ చైర్మన్ జాకీర్ పాషా .బీచుపల్లి బజారన్న .కృష్ణయ్య,లక్ష్మన్న పెద్ద సవరన్న .మంద యోహాన్ .కొండన్న రామకృష్ణ.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా జాన్‌సుధాకర్

మండల ప్రత్యేక అధికారి జాన్‌సుధాకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మక్తల్,జులై 05 ప్రభాతవార్త: మక్తల్ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎంపిపి, ఎంపిటిసిల పదవీకాలం ముగియడంతో శుక్రవారం నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. ఈ మేరకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మక్తల్ ఎంపిడిఓ గోవిందరావు ఆధ్వర్యంలో ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిఓ రహమతుద్దీన్, సిబ్బంది శారద, సమద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన

బాలానగర్,జులై 05 ప్రభాతవార్త: చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు పలువురు నాయకులు శంకుస్థాపన చేశారు. శుక్రవారం ఈ మేరకు బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహదాత శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ నాయక్, మాజీ వైస్ ఎంపిపి లింగ్యానాయక్, మాజీ వైస్ ఎంపిపి లింగ్యానాయక్, కార్యకర్తలు, గ్రామస్తులు, రజక సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని బహూకరించడానికి ముందుకు వచ్చిన శ్రీధర్‌గౌడ్‌కు రజక సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

బిజెపి ప్రజల కోసం ఎన్ని పోరాటాలకైనా సిద్ధంగా ఉంటుంది

మక్తల్ టౌన్,జులై05 ప్రభాతవార్త: నేడు బిజెవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బిజెవైఎం మక్తల్ శాఖవారు శుక్రవారం కలెక్టర

ముమ్మరంగా ఎక్సైజ్ తనిఖీలు

● 180 కిలోల నల్లబెల్లం పట్టివేత ● ఒకరు అరెస్ట్

కల్వకుర్తి, జూలై 05 ప్రభాతవార్త: ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం నాటుసారా తయారీ కోసం అక్రమంగా తరలిస్తున్న బెల్లం, నాటుసారాను పట్టుకొని, ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లికల్ తాండకు నాటుసారా తయారీ కోసం బెల్లాన్ని తరలిస్తున్నారనే సమాచారం మేరకు సీఐ వెంకట్‌రెడ్డితో పాటు సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మెగావత్ గండ్యనాయక్ 9 సంచుల్లో తీసుకొని వెళ్తున్న 180 కిలోల లీటర్ల నాటుసారా తయారీకి తరలిస్తుండగా పట్టుకున్నామని సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. బెల్లంతో పాటు నాలుగు లీటర్ల నాటు సారాను కూడా పట్టుకున్నామన్నారు. బెల్లాన్ని పట్టుకున్న టీంలో సీఐతో పాటు సిరాజ్, మహేష్, నార్యా, రపతియ, పురుషోత్తం, బీమమ్మలు ఉన్నారు. బెల్లాన్ని పట్టుకున్న సిబ్బందిని నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.గాయత్రి అభినందించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై రివ్యూ మీటింగ్

ఉన్నత విద్యశాఖ అధికారుల సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా ఒక్కో శాఖ ద్వారా చేపట్టిన మౌలిక సదుపాయాల పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెండు మూడు రోజుల్లో మంచి నీరు, విద్యుత్, ఫ్యాన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. డబ్బులు రాలేవు అని పనుల్లో నిర్లక్ష్యం చేయకూడదనీ, పని పూర్తి అయిన వెంటనే పేమెంట్ చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, టీజీ ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా చేపడుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద 329 పాఠశాలలను ఎంపిక చేసి మరమ్మతులు చేపట్టగా ఇప్పటి వరకు 270 పాఠశాలలు పూర్తి అయ్యాయని మిగిలిన వాటినిగడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జులై 15 వరకు గడువు ఉందని ఆ లోపల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు పూర్తి కావాలని ఆదేశించారు. జిల్లా విద్యా అధికారి గోవిందరాజులు, పంచాయతీ రాజ్ ఈ.ఈ మల్లయ్య, ఆర్ అండ్ బి ఇంజనీరు దేశ్యానాయక్, టి.జి.డబ్ల్యూ. ఈఐడిసి అధికారి శ్రీనివాస్, ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ఆదేశించారు. ప్రజలు ఇంటి ఆవరణలో చెత్తా చెదారం రోడ్లపై వేయవద్దని సూచించారు. మున్సిపల్ చెత్త సేకరణ ఆటోవాహనం వస్తున్నదా లేదా అని నివాసితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లలో ఉన్న కూలర్లు, పూలకుండీలు, టైర్లు కొబ్బరి బొండాలు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఇంటిని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతిశుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్‌లో లైటింగ్, డోర్‌లుఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ శానిటేషన్, వైద్యారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకులం టైంటేబుల్ మార్చండి

-టీపీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 5, ప్రభాతవార్త: గురుకుల పాఠశాలల సమయం ఉదయం 7.30గంటలయు మార్చడం నిర్ణయంపై పునర్‌సమీక్షించాలని టీపీఆంటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. దాదాపు రాష్ట్రంలోని 70శాతం గురుకులాల్లో ఉపాధ్యాయులు బస చేయడానికి క్వార్టర్స్ లేవని వారు నివాసం ఉంటున్న స్థలం నుంచి గురుకులానికి చేరుకోవడానికి బస్సు లేదా ఆటోల్లో ప్రయాణా చేయల్సి ఉంటుందని, దాదాపు 60శాతం మహిళా ఉపాధ్యాయులే ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ ఈ విషయంపై పునర్ సమీక్షించాలని కోరారు. పాఠశాలల మాదిరిగా ఉదయం 9.45గంటల నుంచి సాయంత్రం 4.45గంటల వరకు ఉండేలా టైం టేబుల్ మార్చాలని కోరారు. అదే విధంగా దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

నల్లమల్లను టూరిజంగా అన్ని విధాల అభివృద్ధి చేస్తా

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

అచ్చంపేట, జూలై 05 ప్రభాతవార్త: నల్లమల్లను టూరిజం పరంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నల్లమల్లలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మతో కలిసి జూపల్లి కృష్ణారావు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు 2 రోజుల పాటు పర్యటించనున్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఉమ మహేశ్వరం ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు, అధికారులు మంత్రులు ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు ఎమ్మెల్యేలు ఉమమ

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మంత్రులు , ఎమ్మెల్యేలు

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ

హేశ్వర పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మొదటి విడతగా రూ.50లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం ముందు భాగంలో విస్తీర్ణం చేయడంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. శ్రీశైలం వెళ్లే భక్తులు ఉమామహేశ్వరం వచ్చే విధంగా ప్రధాన రహదారిపై బోర్డులను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2 రోజుల పాటు నల్లమల్లలో పర్యటించి నల్లమల్లలోని పురాతన ఆలయాలతో పాటు టూరిజం పరంగా అభివృద్ధి చేసే ప్రాంతాలను పరిశీలించి ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా పాటు ఈ ప్రాంతం యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందిస్తున్నామన్నారు. అనంతరం రంగాపూర్‌నిరంజన్‌షా వలీ దర్గాను మంత్రులు, ఎమ్మెల్యేలు దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారా యణరెడ్డి, వాకిటి శ్రీహరి, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధు సూదన్‌రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్ఎం. డోబ్రియల్, పర్యాటక అభివృద్ధి సంస్థఎండీ ప్రకాష్‌రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హోళికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డీఎఫ్ఓ రోహిత్, ఇతర అధికారులు ఉన్నారు.

నల్లమల్లలో పర్యటిస్తున్న ఎస్పీ, కలెక్టర్

మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్కరిది

● ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ , ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

అచ్చంపేట, జూలై 05 ప్రభాత వార్త: ప్రపంచానికి హరితవనాలు ఎంతో అవసరమని, వనాలను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావులు అన్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని చింతల చెరువులో పాలమూరు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, విద్యార్థులతో కలిసి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావులు మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితవనాలు పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేయడం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 40లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్ధేశించుకున్నామని తెలిపారు. జిల్లాలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి కోటి మొక్కలు నాటేలే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, వాకిటి శ్రీహరి, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్‌రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు వాణి ప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్ఎం.డోబ్రియల్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్‌రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హోళికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డీఎఫ్ఓ రోహిత్, ఇతర అధికారులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పట్టణంలో గతంలో తీసివేసిన మహనీయుల విగ్రహాలను పున: ప్రతిష్టించాలి

మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్‌కు సిజె బెనహర్ వినతి

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై05 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న మహనీయుల విగ్రహాలను రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా గతంలో తీసివేశారని, వాటిని మళ్లీ పున: ప్రతిష్టించాలని కోరుతూ డిసిసి మీడియా సెల్ కన్వీ నర్, మాజీ కౌన్సిలర్ సిజె బెనహర్ శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. స్వాతం త్ర్య సమరయోధులు సుభాష్‌చంద్రబోస్, మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ, మాజీ ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, నందమూరి తారకరామారావు విగ్రహాలను తీసివేశారని, ఆ విగ్రహాలు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియదని పేర్కొన్నారు. ఛైర్మన్ ప్రత్యేక దృష్టి సారించి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఆ విగ్రహాలను పట్టణంలోని ప్రధాన స్థలాల్లో పున: ప్రతిష్టించాలని విజ్ఞప్తి చేశారు. దివంగత మహనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఈనెల 8వ తేదీన ఉందని, అంతలోపే ఆయన విగ్రహాన్ని గతంలో తీసివేసిన ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా తన హయాంలో ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి ఈ ప్రాంతానికి నీళ్లను అందించినట్లు గుర్తు చేశారు. వైఎస్ఆర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని, ఆయన జయంతి వేడుకలను జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్ పాల్గొన్నారు.

సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేటికరణ ఆపాలి

● సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ ● కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

గద్వాల ప్రతినిధి జులై5 ప్రభాతవార్త: సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటు కరించి అమ్ముకునేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నించడానికి నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ,సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి మోదికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తెలంగాణ బిజెపి నాయకులు దీనిపై సమాధానం చెప్పాలని డిమాండు చేశారు. కార్మికులను ఉద్దేశించి ఏఐటీయూసీ సీపీఐ జిల్లా అధ్యక్షులు బి. అంజనేయులు , సీఐటీయూ జిల్లా కార్యదర్శి, వివి నరసింహ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులు ప్రతి పౌరుడుకి దక్కాలని ఈ భూమి మీద వ్యక్తుల కోసం కాకుండా ప్రభుత్వానికి హక్కు ఉండాలి. అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను సింగరేణి బొగ్గు బ్లాకులను మోడీ ప్రభుత్వం అధానీ , అంబానిలకు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడం సిగ్గుచేటని దీనికి వ్యతిరే కంగా ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు సంఘటితంగా పోరాటాలు చేయ్యాలన్నారు. లేనిచో పెద్ద ఎత్తున కార్యాలయంలో కలెక్టర్ లేక పోవడంతో ఏఓ భద్రప్పకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాఉపాధ్యక్షులు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు ప్రకాశ్, ప్రభుదాస్, బజారుహమాలీ సీఐటీయూ కార్మికులు గజేంద్ర, రఘు, ఎఐఎస్ఎఫ్ జిల్లాఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్, వీరేశ్, ఏఐటీయూసీ నాయకులు, ప్రభు, ధర్మన్న, రాకేష్, సిఐటియు నాయకులుమజ్జిగ, అంజనేయులు, కృష్ణ, నరేష్, విష్ణు, పరుశురాం, భాస్కర్, పాల్గొన్నారు. 40 మంది కార్మికులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వామపక్ష పార్టీల కార్యకర్తలు

టీచర్ కావాలి... టీచర్ రావాలి..!

మూతబడ్డ నిజామాబాద్ గ్రామం పాఠశాల

మొదటి పేజీ తరువాయి భాగం..

విద్యా బోధన అందడంలేదనే విమర్శులున్నాయి. దీంతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంది. మరీ ముఖ్యంగా ఒకటి నుంచి ఐదో తరగతి తరకు విద్యార్థులు టీచర్ లెక్క పక్కనున్న ప్రైవేటు పాఠశాలలను వెతుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది విద్యార్థుల యొక్క పేద ప్రజల కష్టాన్ని దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు కట్టలేని తల్లిదండ్రుల పై అధిక భారం పడుతుంది. పాఠశాలలో ప్రారంభించి నేటికి 25 రోజులు గుడుస్తున్నా పాఠశాలలో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుడు బదిలీపై మరొకచోట వెళ్లారు. అయితే సంబంధిత టీచర్లు వచ్చేవరకు అక్కడ ఉన్న టీచర్లు ట్రాన్స్ఫర్ పై వెళ్లకూడదు అనే నిబంధన ఉంది కానీ అవేవీ పట్టించుకోకుండా అక్కడ నుండి మరొక పాఠశాలకు బదిలీపై వెళ్లారు, స్కూల్లో ఉన్న విద్యార్థుల యొక్క భవిష్యత్తు వారి తల్లిదండ్రులకు ప్రశ్నార్థకంగా మారిపోయింది. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులకు ఒకే టీచర్ ఉండడం గమనార్హం ఇది విద్యార్థుల పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం నెలకొంది. అన్ని సబ్జెక్టుల ఒకే టీచర్ సబ్జెక్టుల క్లాసులను బోధిస్తున్నారు. చదివే విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు రెండు, మూడేళ్లుగా సబ్జెక్టు టీచర్ల కొరత ఉంది.

ఒక పోస్టుకు ఇద్దరు టీచర్లు బదిలీ : వీపనగండ్ల మండలంలో ప్రభుత్వ హైస్కూల్లో ఉన్న హిందీ పోస్టుకి ఒక పోస్టుకి రెండు పోస్టులు ఉన్నట్లు చూపించినాఅధికారుల సమన్వయం లోపంతోఉపాధ్యాయులలో గందరగోళం సృష్టించబడ్డాయి. బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులు వీపనగండ్లలో హిందీ పోస్ట్ ఆలెడ్రీ భర్తీ అయిందని తెలిసిన తర్వాత వారు అవాక్కయ్యారు, ఏం చేయని స్థితిలో ఉన్న ఉపాధ్యాయుడు, మంత్రి చొరవతో కల్వరాలకు బదిలీ చేయడం జరిగింది.

విద్యా వాలంటీర్లనైనా తీసుకోవాల్సింది : సబ్జెక్టు టీచర్ల కొరత ఉందని తెలిసినా విద్యావాలంటీర్లను విద్యాశాఖ రెన్యూవల్ చేయడంలేదు. కరోనా కంటే ముందు ప్రభుత్వ బడుల్లో విద్యావాలంటీర్లు పనిచేశారు. కానీ రెండెళ్లుగా వారిని రెన్యూవల్ చేయనేలేదు. ఈ ఏడాది ఇంగ్లీషు మీడియం సెక్షన్లు మొదలైనా, విద్యార్థుల సంఖ్య పెరిగినా విద్యావాలంటీర్లను మాత్రం తీసుకోవడం లేదు. దీంతో హైస్కూళ్ల తో పాటు ప్రైమరీ స్కూళ్ల లోనూ టీచర్ల కొరత వెంటాడుతొంది. టీచర్ల ఖాళీలను ఎప్పుడు భర్తీ చేపడతారు? టీచర్ల కొరత ఎప్పుడు తీరుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రశ్నగా మారింది. మరో వైపు కొత్త విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభమైన ఆరంభంలోనే టీచర్ల కొరత తీరుతుందో?లేదో చూడాలి. ఈ విద్యాసంవత్సరానికైనా విద్యా వాలంటీర్లను తీసుకుంటారో లేదో చూడాలి మరీ.

పాఠశాలలను తనిఖీ చేస్తాం: లక్ష్మణ్ నాయక్, ఎంఈఓ పాన్‌గల్ మండల్

పాఠశాలలు తనిఖీ చేసి అక్కడ ఉపాధ్యాయుల కొరత ఏర్పడితే ఖచ్చితంగా ఉపాధ్యాయుని అలాట్మెంట్ చేస్తాంగత సంవత్సరంలో జీరో ఎన్రోల్మెంట్ ఉండడంతో అక్కడ ఉన్న ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లారు. గత సంవత్సరంలో జీరో ఎన్రోల్మెంట్ చూపిస్తుంది. కావున ఈసంవత్సరంలో అక్కడ పోస్టు చూపటం లేదు అక్కడ పాఠశాలలో విద్యార్థుల్లో ఉన్నట్లయితే ఉపాధ్యాయుని పంపిస్తాం.

చరిత్రనే చెరిపేస్తారా..

మొదటి పేజీ తరువాయి భాగం..

వినతిపత్రం అందజేయనున్నట్లు చెబుతున్నారు. జడ్చర్ల గుట్టపై ఉన్న గుండం లో నుంచి గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం గుండానికి భూగర్భ సొరంగ మార్గం ద్వారా దారి ఉన్నదని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తున్నది. అంతటి ప్రాచీన ప్రాశస్త్యం ఉన్న ఆలయ చరిత్రను చెరిపేస్తారా..అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, యేండ్ల చరిత్ర ఉన్న రంగనాయకస్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.

టూరిజం హబ్‌గా నల్లమల

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రాంతం ప్రపంచ దేశ పర్యాటకులకు తెలిసే విధంగా తీర్చిదిద్దనున్నట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చెందేలా ప్రతి జిల్లాలో ప్రతి నెలలో సందర్శించి పర్యాటక రంగం కేంద్ర బిందువుగా తెలంగాణాను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ కర్తవ్యమని పేర్కొన్నారు. టూరిజం అభివృద్ధితో పాటు తెలంగాణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వారు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కొన్ని దేశల్లో వనరులు లేనప్పటికి పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి అత్యాధునిక వనరులు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రాన్ని అన్ని విధాలుగా బలోపేతం చేసేందుకు నల్లమల్ల స్టడీ టూర్‌ను నిర్వహిస్తున్నామని మంత్రులు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత సంపద కళలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేస్తామని, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని వారు అన్నారు. తెలంగాణలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పురాతన కట్టడాలు, కొండలు, గుట్టలు, దేవాలయాలు, కళ సంపద ఉన్నాయని, పర్యాటకులను రప్పించే ప్రదేశాలు ఎన్నో ఉనా న్నాయని, పర్యాటక ప్రాంతాల ద్వారా స్థానిక ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, దీంతో రాష్ట్రానికి ఆదాయం సమకూరుతుందన్నారు. టూరిజం, ఫారెస్ట్ శాఖలు సంయుక్తంగా పీపీపీ పద్ధతి ద్వారా పర్యాటకంగా ఆదాయం పెంచే కార్యచరణ రూపొందించనున్నట్లు వారు తెలిపారు. అడవులను సంరక్షిస్తూ అడవుల్లోని అందాలను ప్రకృతి ప్రేమికులు ఆస్వాదించే విధంగ ఆయా ప్రదేశాలను అభివృద్ధి చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. నల్లమల్ల ప్రాంతంలో అడవుల పచ్చదనం కాపాడుతూనే తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నదే తమ సంకల్పమని, పచ్చదనంతో ప్రసిద్ధిగాంచిన నల్లమల్లను టూరిజం హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన మేరకు మంత్రులు, ఎమ్మెల్యేల బృందం నల్లమల్లలోని ప్రదేశాలను సందర్శించి నల్లమల్ల అటవీ ప్రాంతంలోని భౌరాపూర్‌లోని దేవాలయం, వారహబాద్‌లోని వ్యూ పాయింట్లు ప్రకృతి ప్రేమికులకు చాలా ఆనందాన్నిస్తుందని, ఇలాంటి ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు నల్లమల్ల ప్రాంతంలో అనేకంగా ఉన్నాయని, నల్లమల్ల అటవీ ప్రాంతం టూరిజం హబ్‌గామారబోతుందని మంత్రులు తెలిపారు. నల్లమల్ల పర్యాటనకు విచ్చేసిన మంత్రికి ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిక్కుడువంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, వాకిటి శ్రీహరి, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్‌రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీఎమ్మెల్యే సంపత్‌కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు వాణి ప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్ఎం.డోబ్రియల్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్‌రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హోళికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీవైభవ్ రఘునాథ్‌గైక్వాడ్, డీఎఫ్ఓరోహిత్, ఇతర అధికారులు ఉన్నారు.



ఫరాహాబాద్ వ్యూ పాయింట్‌ను వీక్షిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ప్రభుత్వ లక్ష్యాలను వివరిస్తున్న మంత్రులు

జంగల్ సఫారీ వాహనంలో నల్లమల్లలో పర్యటిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు